ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 25, జూన్ 2026 16 పేజీలు



2వ పేజీలో...

# ప్రగతిపథంలో.. మధిర నియోజకవర్గం

**రూ.17.48 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు**

**బోనకల్ మండలంలో అభివృద్ధి పనుల జాతర..**

**మౌలిక వసతుల కల్పనే ధ్యేయమన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

బోనకల్, ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ రూపు రేఖలను మార్చడమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభి వృద్ధి పనుల జాతరను ప్రారం భించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించి, సుమారు రూ. 17.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు కీలక రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సంద ర్భంగా గ్రామీణ ప్రాంతాల అను సంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.

**రూ. 17.48 కోట్ల నిధుల వరద: శంకుస్థాపనల వివరాలు**

మండలంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు కనెక్టివిటీ సమస్యలను పరిష్కరిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభమైన పనుల వివరాలు ఇలా ఉన్నాయి:

**చిరునోముల వత్సవాయి రహదారి:**

రూ. 3.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ రహ దారి పనులకు ఉప ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు.

**ముష్టికుంట్ల గార్లపాడు రోడ్డు:**

రవాణా సౌకర్యాన్ని

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**నేటి నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహణ**

**డూప్లికేట్ ఓటర్ల గుర్తింపునకు ఈఆర్‌వో నెట్ ద్వారా ప్రత్యేక పరిశీలన**

**జూలై 31 న ముసాయిదా విడుదల**

**అక్టోబర్ 1 న తుది ఓటరు జాబితా**

**కలెక్టర్ దివాకర్ టీ ఎస్**



2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో/ఖమ్మం, ప్రభాతవార్త

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మీడి యా ద్వారా ప్రజల్లో విస్తృత అవ గాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



# జిల్లాలో ముగ్గురు మంత్రుల చేతిలో పవర్ ఫుల్ శాఖలు

# జిల్లాకు ఒరిగింది శూన్యం

**సత్తుపల్లి జూన్ 24 ప్రభాతవార్త**

**రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పాలన ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పాలనలో ప్రజలకు చేసింది శూన్యం తప్ప కాంగ్రెస్ వళ్ళ ఒరిగింది ఏమీ లేదని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ ఓటర్ల విధానంపై నాయకులకు, కార్యకర్తలకు, బూతు కమిటీల వారికి కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు.**

అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు చేతిలో పవర్ ఫుల్ శాఖలు ఉన్నప్పటికీ జిల్లాకు చేసింది శూన్యం అని ఈ సందర్భంగా జిల్లా మంత్రులైన బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు లను ఆయన ఎద్దేవా చేశారు. రైతుబంధు పేరుతో కెసిఆర్ 72లక్షల మంది ఖాతాలో 73 వేల కోట్లు వేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బంధుని బొంద పెట్టి 72 సార్లు ఢిల్లీకి పోయి రాహుల్ గాంధీ బంధు ప్రవేశపెట్టారని కేటీఆర్ పేర్కొన్నారు. రెగ్యులర్ సీఎం కాదు, రెన్యువల్ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ అన్నారు. కెసిఆర్ 11 సార్లు రైతులు ఖాతాలో పెట్టుబడి సాయం చేశారని ఈ సం దర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. అన్ని రకాల వడ్లకు బోనస్ అని ఎన్నికల్లో మాట ఇచ్చి

**రైతుబంధు బొంద పెట్టారు**

**రాహుల్ బందు ఫుల్లు**

**మహిళలను కోటీశ్వరులను కాదు ఒక్కొక్కరి ఖాతాలో లక్ష,50 వేలు వేస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటా**

**రెవెన్యూ పడిపోతుంది, రెవెన్యూ మంత్రి సంపద పెరుగుతుంది**

**సత్తుపల్లి బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో కేటీఆర్**

2వ పేజీలో...

# సర్‌కు సహకారం అందించండి

**రాజకీయ పార్టీలు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, జూన్ 24 ప్రభాతవార్త

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ



16వ పేజీలో...

**కలెక్టర్ దివాకర టీఎస్**

**పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలన**

# జిల్లాలో ముగ్గురు మంత్రుల చేతిలో పవర్ ఫుల్ శాఖలు జిల్లాకు ఒరిగింది శూన్యం

**మొదటి పేజీ తరువాయి..**

చివరకి ఏడు రకాల కుదిరించి దగాచేశారని, సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయి కాబట్టి కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు దొరకట్లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్ ,ఇందిరా సాగర్ పేరిట, కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని, ఖమ్మం జిల్లాలో కెసిఆర్ ఆనాడు ప్రతి నీటి బొట్టు ఒడిసిపట్టి పదివేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు చేపట్టి ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టి ఎనిమిది వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఇట్టి ప్రాజెక్ట్ ని జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తానే అభివృద్ధి చేశానని ఓ పంపు ప్రారంభించి దాని దగ్గర నీళ్లు చల్లుకొని గొప్పలు చెప్పుకుంటున్నారని కేటీఆర్ హేళన చేశారు. రెండున్నర ఏళ్లలో జిల్లాలో ముగ్గురు మంత్రులు చేసింది ఏమీ లేదని మరల తాము అధికారంలోకి వచ్చిన తర్వాతనే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. కాంట్రాక్ట లా రూపంలో పొంగిలేటి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నా రని, పొంగులేటి కి తప్ప కాంట్రాక్టులు ఎవరికి రావడం లేదని ఆయన ఆరోపించారు. పరిపాలన చేయలేక మోడీ ఎంత చెబితే అంత పంట కొంటామని కాంగ్రెస్ చేతులెత్తేసిందని త్వరలో కాంగ్రెస్ని కాటికి పంపడమే ఇక మిగిలిందని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఖమ్మం జిల్లా అంతా తానే అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నాడని ఇది అవాస్తవాలని ఆయన సంగతి జిల్లా ప్రజలకు తెలుసని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు, ప్రసంగించిన వారిలో ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే మేచ్చ నాగేశ్వరావు, టిఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజు, కూరాకుల నాగభూషణం, దిండిగల్ రాజేందర్, ఏనుగుల రాకేష్ రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్త రుమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, వల్లభనేని పవన్, షేక్ సాంద్ పాషా, ఎస్ కే రఫీ, వనమా వాసు, దొడ్డ శంకర్రావు, ఎస్ హరికృష్ణ రెడ్డి, మల్లూరు అంకమ్మరాజు, పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి..**

కోరారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన ముంద స్తు ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు) శిక్షణలు నిర్వహించడంతో పాటు అవసరమైన పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జూన్ 25, నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారంలు రెండు అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఒక ఫారం బీఎల్వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటిని బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్వోలు, బీఎల్ఏలు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయపడతారని, ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఏలు బీఎల్వోలతో కలిసి వెళ్లవచ్చని తెలిపారు. బీఎల్వోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించగా, బీఎల్ఏలు తమ రాజకీయ పార్టీలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు. విదేశాల్లో, ఇతర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు, సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓటర్లు ఆన్లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని, లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత బీఎల్వోకు వివరాలు అందించవచ్చని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని, ఓటరు పేరు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలపై ఆగస్టు 30, వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అన్ని అభ్యంతరాలను సెప్టెంబర్ 28, నాటికి పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలో వివరించే ట్యుటోరియల్ వీడియోలను సిద్ధం చేశామని, ఫారాలతో పాటు వివరణాత్మక కరపత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కూడా తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. మ్యాపింగ్ అనేది కేవలం ప్రీఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రమేనని, ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయడానికే అది ఉపయోగమని, అది ఫారానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు. 2002 ఎస్ఐఆర్ జాబితాలో దేశంలోని ఎక్కడైనా ఓటు నమోదై ఉన్నట్లయితే ఆ వివరాలను ప్రస్తుతం ఇవ్వవచ్చని తెలిపారు. ముఖ్యంగా వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని అన్నారు. 2002 ఎస్ఐఆర్ ఓటు ఆధారంగా ఆరుగురు కుటుంబ సభ్యులను అనుసంధానం చేయవచ్చని వివరించారు. డూప్లికేట్ ఓటర్లను గుర్తించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒకే పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాలతో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి, బీఎల్వోలు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ తాజా సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, ప్రతి సందేహానికి సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు.

స్వాతంత్రం అనంతరం దేశంలో ఇది ఎనిమిదవ ఎస్ఐఆర్ కార్యక్రమమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను క్లియర్ గా ఉంచేందుకు ఎస్ఐఆర్ ఉపయోగపడుతుందని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండవని స్పష్టంచేశారు. ఫారం సమర్పించిన ఓటరు పేరును నిబంధనల ప్రకారం తొలగించబోమని వెల్లడించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివిధ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి పథంలో మధిర నియోజకవర్గం

**మొదటి పేజీ తరువాయి..**



మెరుగుపరిచేందుకు రూ. 5.50 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించనున్నారు.

ముష్టికుంట్ల ఎస్సీ కాలనీ అంతర్గత రోడ్లు: దళితవాడల అభివృద్ధిలో భాగంగా ముష్టికుంట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 73 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ముష్టికుంట్ల పరిధిలోని బోనకల్ ఆర్అండ్బీ రోడ్డు నుంచి చిరునోముల వరకు రూ. 3.30 కోట్ల అంచనా వ్యయంతో నూతన బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు.

ముష్టికుంట్ల చొప్పకట్లపాలెం రహదారి: ముష్టికుంట్ల నుంచి నాగులవంచ మీదుగా చొప్పకట్లపాలెం వరకు రూ. 4.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులకు డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చెప్పారు. అందులో భాగంగానే నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం రాకతో బోనకల్ మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ నిర్మాణం రైతులకు ప్రయోజనకరం

**కొణిజర్ల జూన్ 24 ప్రభాతవార్త :**

ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు చేసే రైతులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామం వద్ద ప్రముఖ మల్టీనేషన్ కంపెనీ గోద్రెజ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి మౌలిక వసతులు యంత్ర పరికరాల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచే క్రమంలో వైరా నియోజకవర్గంలో ప్రభుత్వం ఆయిల్



ఫ్యాక్టరీ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఫ్యాక్టరీకి అనుసంధానంగా ఆధునిక సీడ్ రీసెర్చ్ సెంటరు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. దీవల్ల పామాయిల్ రైతులకు సాంకేతిక వరమైన సలహాలు సూచనలు అందే అవకాశం ఉంటుందన్నారు. సాగుతో స్థిరమైన ఆదాయం పొందవచ్చు అన్నారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో మూడేళ్ళ పాటు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణంతో జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీఈఎం, గ్రామ సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**- ఐటీసీ కార్మికులకు డ్రగ్స్‌పై అవగాహన అవసరం**

**- ఎస్ఐ మేడా ప్రసాద్**




**సారపాక, ప్రభాతవార్త:** మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాల వల్ల కుటుంబాలు నాశనమవుతాయని, డ్రగ్స్ వాడకం, విక్రయానికి పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని బూర్గంపహాడ్ ఎస్ఐ మేడా ప్రసాద్ హెచ్చరించారు. సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో కార్మికులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కార్మికులకు సూచించారు. "మత్తు పదార్థాల వల్ల ఒక్కరి జీవితమే కాదు, మొత్తం కుటుంబం రోడ్డున పడుతుందని చెప్పారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదైతే జీవితం జైలుపాలవుతుంది అని తెలిపారు.పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, సరఫరా చేస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ కర్మాగార అధికారులు, సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమ్మలగూడెం సింగవరం బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గ్రామాలైన నిమ్మలగూడెం సింగవరం గ్రామాల మధ్య ఉన్న వాగుపై సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఏజెన్సీ లోని గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం పొలారిపేట గ్రామంలో తులసమ్మ పండుగను గ్రామస్తులు నిర్వహిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు విస్తృతం చేయాలి

**- మంత్రి దామోదర రాజనర్సింహా**

**- ఐటీడీఏల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయండి**

**- భద్రాచలం ఐటీడీఏ**

**- భద్రగిరి మార్ట్ ఏర్పాటుపై మంత్రి ప్రశంసలు**





**భద్రాచలం ప్రభాతవార్త :** ఆదివాసి గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు వైద్య సేవలను విస్తృతంగా అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఇందుకు అవసరమైన వసతులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ భవనంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తూతో కలిసి ఐటీడీఏ అధికారులతో నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు సీజనల్ వ్యాధులతో పాటు ప్రాణాంతకమైన క్యాన్సర్, కిడ్నీ సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. గిరిజనులకు సరైన తరుణంలో నాణ్యమైన వైద్యం అందించడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేక అలవెన్స్ లతో పాటు కార్పస్ ఫండ్ అందిస్తామని, గిరిజన వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు.

**- భద్రాచలం ఐటీడీఏ పరిధిలో రూ.20 కోట్ల నిధులు అవసరం: పీవో బి.రాహుల్**

వర్క్‌షాప్‌లో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ మాట్లాడుతూ.. భద్రాచలం ఏజెన్సీ పరిధిలో డాక్టర్ల కొరత వేధిస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పీహెచ్‌సీల నిర్మాణం చేపట్టడంతో పాటు, ప్రస్తుతం ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆధునిక పరికరాలు, మౌలిక వసతుల కల్పన కోసం దాదాపు రూ.20 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని వివరించారు.

**- భద్రగిరి మార్ట్‌పై మంత్రి ప్రశంసల జల్లు**

మహిళలు, రైతులకు ఆర్థిక చేయూతను అందించేందుకు భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రారంభించిన 'భద్రగిరి మార్ట్' విశేషాలను పీవో రాహుల్ మంత్రికి, ఇతర అధికారులకు వివరించారు. మార్ట్‌కు సంబంధించిన నిత్యవసర సరుకులను మంత్రికి, సెక్రటరీకి బహూకరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 70 మహిళా పొదుపు సంఘాలు, ఆదివాసి గిరిజన మహిళలు చిన్న తరహా పరిశ్రమల ద్వారా తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డు, పచ్చళ్లు, తృణధాన్యాలు, అటవీ ఉత్పత్తులకు మధ్యదళారీల ప్రమేయం లేకుండా 'భద్రగిరి మార్ట్ ద్వారా సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్న ఐటీడీఏ పీవో బి.రాహుల్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన సంక్షేమం కోసం భద్రాచలం ఐటీడీఏ అవలంబిస్తున్న ఈ విధానాన్ని రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వరరావు, సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, ఏడీఎంహెచ్‌వో సైదులుతో పాటు వివిధ ఐటీడీఏల నుంచి వచ్చిన ఏపీవోలు, డీఎంహెచ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏఈఆర్ఓకు బీజేపీ బీఎల్ఏల జాబితా సమర్పణ

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం జూన్ 25 నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్ ) కార్యక్రమంలో భాగంగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) భద్రాచలం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) జాబితాను బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్షన్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ( ఏ ఈ ఆర్ వో) కోట రవికుమార్‌కు బీజేపీ నాయకులు ఈ అధికారిక జాబితాను సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, అభ్యంతరాల పరిశీలన వంటి కార్యక్రమాల్లో ఎన్నికల సంఘానికి తమ వంతు సహకారం అందించేందుకే ఈ బీఎల్ఏలను నియమించినట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు సైతం ఈ ప్రత్యేక సవరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని వారు కోరారు.




# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి

**- భద్రాచలం ఏఈఆర్ఓ, తాసిల్దార్ కోట రవికుమార్**

**- బీఎల్ఓలు, బీఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ**



**భద్రాచలం ప్రభాతవార్త :** పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని భద్రాచలం నియోజకవర్గం ఏఈఆర్ఓ మరియు తాసిల్దార్ కోట రవికుమార్ సంబంధిత బిఎల్ఓ, బి ఎల్ ఏ లకు సూచించారు. బుధవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాచలం నియోజకవర్గం బిఎల్ఓ మరియు బిఎల్ఏ లకు సర్ ప్రక్రియ షెడ్యూల్ గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు కొన్ని సూచనలు ఇస్తూ ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ సర్వేను పురస్కరించుకుని భద్రాచలం నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు మరియు ఎస్.ఐ.ఆర్ సర్వే ఎలా చేయాలి, ఏయే అంశాలను పరిశీలించాలి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పాటించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. కీలక అంశాలను వివరిస్తూ బీ.ఎల్.ఓలకు దిశానిర్దేశం చేశారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి జులై 24 వరకు బిఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు మ్యాపింగ్ ను పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో పాల్గొంటున్న బీ.ఎల్.ఓలకు సర్వే కాలంలో నెల రోజుల పాటు వారివారి శాఖలకుసంబంధించిన దైనందిన విధుల నుంచి మినహాయింపు కల్పించారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్ పైనే పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్ళారా, మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే వివరాల ఆధారంగానే ఓటరు జాబితాను రూపొందించనున్న దృష్ట్యా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఇంటింటి గణన ఈనెల 25 నుండి వచ్చే నెల 24వ తేదీ వరకు, ముసాయిదా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ 31 జులై వరకు, క్లెయిమ్ లు మరియు అభ్యంతరాల దాఖలు కాలం 31 జులై నుండి 30 ఆగస్టు వరకు, నోటీసు దశ, జారీ విచారణ మరియు ధ్రువీకరణ 31 జులై నుండి 28 సెప్టెంబర్ వరకు, తుది ఓటర్ల జాబితా ప్రచురణ 01 అక్టోబర్ 26 వరకు సర్ 2026 ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి గోపాలకృష్ణ, సీనియర్ సహాయకులు రామయ్య, బిఎల్ఓ సూపర్వైజర్లు మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ప్రాణాలతో చెలగాట గాటమాడుతున్న సిబ్బంది!

## ఐదు అడుగుల ఎత్తులో విద్యుత్తు లైన్లు

## ఎప్రమాదాలు జరిగితేనే విద్యుత్ శాఖ స్పందిస్తుందా?

కారేపల్లి జూన్ 23 ప్రభాతవార్త



వ్యవసాయ సాగు భూములకు సరఫరా చేసే విద్యుత్తు లైన్లు ఐదు అడుగుల క్రిందకు వేలాడుతున్న విద్యుత్ శాఖ పట్టించుకోని దుస్థితికి నిదర్శనం. గత కొన్ని నెలలుగా ఈ ప్రాంత రైతులు విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేయడంతోపాటు స్వయంగా ఎమ్మెల్యే సంబంధిత విద్యుత్ అధికారికి సమాచారం ఇచ్చిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విద్యుత్ శాఖ నిరక్ష్యాన్లికి మచ్చుతునక. ప్రమాదాలు జరగకముందే చర్యలు చేపడితే ప్రమాదాలు నివారించే అవకాశాలు ఉన్న నేడు ప్రమాదాలు జరిగితేనే విద్యుత్ శాఖ స్పందిస్తుందా అనే అభిప్రాయాలు రైతులలో వ్యక్తం అవుతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం రావోజి తండా గ్రామ సమీపంలో రైతులకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్తు లైను నేడు విద్యుత్ స్తంభం వంగిపోవడంతో వైర్లు క్రిందకు వేలాడుతున్నాయి. లాకావత్ శోభన్ చేను నుండి హరి సింగ్ చేలవరకు విద్యుత్ సరఫరా జరుగుతుంది .ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో రైతుల టాక్టర్లు అరకలు దుక్కులు దున్నేందుకు వెళ్ళవలసి వస్తుంది. అయితే ప్రమాదమని తెలిసిన రైతులు ఒక కర్ర సహాయంతో విద్యుత్ వైర్లు పైకి లేపి తమ వ్యవసాయ పనులు కొనసాగిస్తున్నారు. అదేవిధంగా కొంత దూరంలోనే మరొక విద్యుత్ ప్రధాన లైన్లు వేలాడుతున్నాయి. గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఉన్న ఏర్పాటు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు .ఈ విషయమై గ్రామ సర్పంచ్ వైరా ఎమ్మెల్యే రాందాస్ రాందాస్ నాయక్ చెప్పిన సంబంధిత అధికారి పట్టించుకోలేదని పట్టించుకోలేదని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు అదనపు స్తంభాలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగ నివారించాల్సిన నివారించాల్సిన పరిస్థితి ఎంతైనా ఎంతైనా ఉంది..

# రైతులు ప్రభుత్వం ఎంపిక చేసిన వరి విత్తనాలనే కొనుగోలు చేయండి

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## గాదెపాడు గ్రామ సర్పంచ్ రంజిత్

కారేపల్లి జూన్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వరి పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందజేస్తుందని వ్యవసాయ శాఖ సూచించిన ఎంపిక చేసిన సన్న రకం వరి విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు. సింగరేణి మండలం చర్లపల్లి రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ శాఖచే ఏర్పాటుచేసిన బుధవారం విత్తనమేళ కార్యక్రమాన్నిమండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికపరంగా నష్టం వాటిల్లిన మొక్కజొన్న రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం కొనుగోలు చేసి ఎంతో ప్రయోజనం చేకూర్చిందన్నారు. రాష్ట్రంలో రైతులకు 23 వేల కోట్లకు పైగా ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వ రథసారథి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు .రైతులకు సకాలంలో రైతు భరోసా అందివ్వడమే కాకుండా వరి పండించే రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా చెల్లిస్తుందన్నారు. రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన విత్తనమేల తో రైతులు సరైన విత్తనాలను ఎంపిక చేసుకునే అవకాశం పడిందన్నారు ప్రతి. రైతు తప్పనిసరిగా విత్తనాలు ఎరువులు కొనుగోలు చేస్తే సంబంధిత డీలర్ వద్ద నుండి తప్పనిసరిగా బిల్లు రసీదు పొందాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు రైతులు దీర్ఘకాల పంటల వైపు మొగ్గు చూపకుండా స్వల్ప కాలంలో చేతికి వచ్చే పంటలను పండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మహేష్ ఉప సర్పంచ్ ఎన్ ఉపేందర్వార్డు సభ్యులు ఉన్నం నాగేశ్వరరావు డీలర్లు గోపాలరావు కుమార్ పాల్గొన్నారు.



# 100 కోట్ల నిధులు కేటాయించింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## వైరా అభివృద్ధి బిఆర్ఎస్ హయాములోనే జరిగిన మాట వాస్తవమా కాదా

## వాస్తవాలను వక్రీంచే దిశగా కాంగ్రెస్ ప్రయాణం

వైరా టౌన్ జూన్ 24 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని. కెసిఆర్ హయాంలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట కృష్ణార్జున రావు అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత బిఆర్ఎస్ ప్రభుత్వం వైరా మున్సిపాలిటీకి వందల కోట్ల రూపాయల నిధులు అభివృద్ధి కోసం కేటాయించింది గత పాలకవర్గం ఏర్పడినప్పుడు కొత్తగా ఏర్పడిన వైరా మున్సిపాలిటీ నిధులు కొరతతో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్న సందర్భంలో 2020 జనవరి కొత్త పాలకవర్గం ఏర్పడి కళ్ళ ముందు అగమ్య గోచరంగా కనిపిస్తున్న వైరా అభివృద్ధిని శరవేగంగా ఐదు సంవత్సరాలలో దూసుకుపోయే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ సహాయంతో పాత పాలకవర్గం పనిచేసింది. కొత్తగా ఏర్పడడం మున్సిపాలిటీ మూడు సంవత్సరాల పాటు గ్రామపంచాయతీ నాంస్ ప్రకారమే పనిచేయాల్సి వచ్చింది. దీనివల్ల మున్సిపల్ జనరల్ ఆదాయం అతి తక్కువగా ఉండేది. మున్సిపాలిటీ అభివృద్ధికి అధనం కార్మికులను స్పెషల్ డ్రైవ్ కింద నియమించుకొని పరిపాలన ను గాడిలో పెట్టారు. అంతేకాకుండా మున్సిపల్ కార్మికులు కి జితా బత్యాలు సకాలంలో ఇస్తూ కరోనా లాంటివి విపరీతమైన విపత్తును ఎదుర్కొని సమర్ధవంతంగా పరిపాలన కొనసాగించారు. మా పాలకవర్గం ఏర్పడిన నెలలోపు టి యు ఎఫ్ ఐ డి సి నుంచి 20 కోట్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 20 వార్డుల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు దగ్గర దగ్గర 90!! మున్సిపాలిటీలో ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి సుమారు కోటి 20 లక్షల రూపాయలు 14వ ఆర్థిక సంఘం నుంచి 60 లక్షల రూపాయలు నిధులను వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పనకు అంతేకాకుండా. వైరా మున్సిపాలిటీ ఏర్పడక ముందు రెండంటే రెండే ట్రాక్టర్లతో చెత్త సేకరణ చేసేవారు. మున్సిపాలిటీ ఏర్పడి మొదటి పాలకవర్గం వచ్చిన తర్వాత 12 స్వచ్ఛభారత్ ఆటోలను, 8 ట్రాక్టర్లను, ఒక జెసిబిని, ఒక డోజర్ బండిని, ఒక ట్యాంకర్ ను, వైకుంఠ రథాన్ని, మొదటి పాలకవర్గమే టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతినెల వైరా మున్సిపాలిటీకి ఇచ్చే నిధులు 33 లక్షల రూపాయల నిధులతో కొనుగోలు చేయడం జరిగింది, వీటి విలువ సుమారు నాలుగు కోట్ల రూపాయలు ఇది నిజం కాదా మొదటి పాలకవర్గం తీసుకున్న నిర్ణయాలు చాలా అద్భుతంగా ఉన్నాయి, ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరుపక్కల 55 అడుగుల వెడల్పుతో కోట్ల రూపాయల ఖర్చు చేసి ఎప్పటినుండో వైరాని పట్టి



పీడిస్తున్న డ్రైనేజీ సమస్యను తొలగించటం జరిగింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల 8 నెలల కాలంలో వైరా మున్సిపాలిటీకి నిధులు రాకపోగా గత పాలకవర్గం వైరా మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ను పెంచే క్రమంలో ఈరోజు మున్సిపాలిటీ 4 నుంచి 5 కోట్ల రూపాయలు సంవత్సరానికి ఆదాయం ఉంది. అట్లాంటి నిధులను కూడా దుర్వినియోగం చేయడంతో పాటు గత రెండు నెలల క్రితం మున్సిపల్ ఎన్నికలకు ముందు స్వయంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ 20 వార్డుల్లో తిరిగి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన రోడ్లు ఈరోజుకి పనులు ప్రారంభించలేదు. ఇది నిజం కాదా గత పాలకవర్గం చివరిలో ఎమ్మెల్సీ తాతా మధు అప్పటి వైరా ఎమ్మెల్యే రాముల నాయక్ సహకారంతో 20 కోట్ల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులను తీసుకువచ్చి 11 కోట్ల రూపాయల సీసీ రోడ్లు డ్రైన్లు పనులు పూర్తి చేశాము. మిగతా నిధులను ఖర్చు చేసే లోపు ఎన్నికలు కోడ్ రావడం వల్ల 9 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయలేదు. ఆ పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకి రెండు సంవత్సరాల తర్వాత లక్షల రూపాయలు కమిషన్ తీసుకొని బిల్లులు ఇచ్చింది నిజమా కాదా. అవసరాల కోసం పార్టీ రంగులు మార్చే డబ్బులు ఇచ్చి పదవులు కొనుక్కునేవాళ్లు ఈరోజు ప్రెస్ మీట్ లు పెట్టి గత పాలకవర్గం మీద లేని పోనీ విమర్శలు చేయటం ఇది కరెక్ట్ కాదు. గత పాలకవర్గంలో మాతో కలిసి పని చేసిన వాళ్లు కూడా మీ పక్కన ఉన్నారు నిజానిజాలు తెలుసుకోండి. తెలుసుకోకుండా మాట్లాడకండి ఇది సరైన పద్ధతి కాదు గత పాలకవర్గంలో ఉన్న మేము అవినీతి చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల్ని ఆరుగురిని తీసి వేసాము. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పాలకవర్గం ఎవరినైతే తీసేసారో వాళ్ళందర్నీ నియమించింది అబద్ధమా కాదా. ఈ పాలకవర్గం ఒక్కడిని మాత్రమే తొలగించి మేము సుద్దపూసలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే పని చేస్తున్నాం అని చెప్పటం ఎంతవరకు సమంజసం. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలను మానివేసి అభివృద్ధి దిశగా మున్సిపాలిటీని నడిపించాలని దానికి మా పార్టీ కౌన్సిలర్లు సహకరిస్తామని తెలియజేస్తున్నాను. ఈ సమావేశంలో కౌన్సిలర్లు దొంతబోయిన వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, మద్దెలరవి, అప్పం సురేష్, తిరుపతి శ్రీను, మరికంటి శివ, వేముల శివకృష్ణ, పుల్లయ్య, వదినేపల్లి చక్రవర్తి పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.......

## విద్యార్థి దశలోనే జీవిత గమ్యాన్ని నిర్ధారించుకోవాలి.....

## ఎస్పీ శబరిష్....

కేసముద్రం జూన్ 24 ప్రభాతవార్త....

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ హైస్కూల్లో మన ఊరు మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ పాల్గొని విద్యార్థులకు గంజాయి ఇతర మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి. వంటి మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అదోహరించాలని అన్నారు. విద్యార్థి దశలోని లక్ష్యాలపై దృష్టి సాధించి అనుకున్న గమ్యాన్ని సాధించాలని అన్నారు తల్లిదండ్రుల ఆశయాలను నీరు కార్చకుండా ఇటు ఉపాధ్యాయులు గర్వపడేలా మంచి పేరు తీసుకురావాలని అన్నారు సే. నో.టు డ్రగ్......సేవ్ టు లైఫ్...... అనే సందేశాన్ని అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు సీఐ సత్యనారాయణ ఎస్సై క్రాంతి కిరణ్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా సిసి రోడ్డు

గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త

వాహనాల రాకపోకలకు, పాదచారుల నడకకు ఉపయోగపడే విధంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రమాదకరంగా మారిన పరిస్థితి గూడూరు శివారు వడ్డెర గూడెం గ్రామంలో నెలకొని ఉంది. గూడూరు, కేసముద్రం ప్రధాన రహదారిపై ఉన్న వడ్డెర గూడెం గ్రామంలోని రైతు వేదిక, 132 కెవి సబ్ స్టేషన్ కు వెళ్లేందుకు ఆర్ అండ్ బి తారు రోడ్డును కలుపుతూ నిర్మించిన సిసి రోడ్డు వాహనదారులకు ఇబ్బందికరంగా తయారైంది. తారు రోడ్డు కన్నా సీసీ రోడ్డు ఎక్కువ ఎత్తులో ఉండగా సిసి రోడ్డు కొసను ఏటవాలుగా (రాంపు లాగా) నిర్మించకుండా అలాగే వదిలేయడంతో తారు రోడ్డు నుండి సిసి రోడ్డు మీదికి ఎక్కడానికి, సీసీ రోడ్డు నుండి తారు రోడ్డు మీదికి దిగడానికి వాహనదారులు యాతన పడాల్సి వస్తున్నది. అటు సబ్ స్టేషన్ కు, ఇటు రైతు వేదికకు వెళ్లే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరో ఒకరు నిత్యం ఈ సిసి రోడ్డును ఉపయోగిస్తున్నప్పటికీ సమస్యను పట్టించుకున్న వారు మాత్రం లేరు.

పది సంవత్సరాల క్రితం ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణ సమయంలోనే ఈ

# ఉపాధ్యాయుల ఔదార్యం

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

తమ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థుల తండ్రి ఇటీవల వడదెబ్బకు గురై మృతి చెందగా వారి కుటుంబానికి తమ వంతు సాయం అందించి ఆ పాఠశాల ఉపాధ్యాయులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన బంగారు సురేందర్ అనే గొర్రెల కాపరి ఇటీవల గొర్రెలను మేపేందుకు వెళ్లి అటవీ ప్రాంతంలో వడదెబ్బకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. అతని ఇద్దరు కుమార్తెలు నిహారిక, ప్రహర్ష లు అదే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వారు తమ తండ్రిని కోల్పోయిన సంఘటనపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు మానవత్వంతో స్పందించారు. హెచ్ఎం ఈసంపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం మృతుడు సురేందర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు సహాయంగా రూ. 5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేడ జగ్గయ్య, మండల వెంకటేశ్వర్లు, సమ్మెట రఘు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు గూడూరులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసే సంపూర్ణ రాజ్యాంగబద్ధమైన అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తరహాలో డిఎస్సి 2003 ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు.పాత పెన్షన్ సాధన కోసం సంఘం కేంద్ర కమిటీ పిలుపు మేరకు జూలై నెలలో నిర్వహించబోతున్న "జన జాగరణ యాత్ర"ను, ఆగస్టు 23న హైదరాబాద్‌లో చేపట్టబోయే "చలో హైదరాబాద్" కార్యక్రమాలను సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని రవిచంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు తొగరు కమలాకర్ రెడ్డి, మణికొండ రమేష్, నీలం రమేష్, గజ్జి మల్లేశం, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో సమాజంలో శాంతియుత వాతావరణం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**



**చుంచుపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:** ధార్మిక కార్యక్రమాలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆధ్యాత్మిక చింతనతో సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పరిధిలోని సాయిబాబా దేవాలయం 16వ వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. అక్కడ జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలను తిలకించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి దైవచింతన ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం వంటి గొప్ప సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకుని ఇతరులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మానవ సేవయే మాధవ సేవగా ప్రతి ఒక్కరూ గుర్తించి పేదలను ఆదుకోవడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, పరుచూరి కృష్ణ మోహన్, రాంబాబు, నాగేశ్వర్ రావు, వాసిరెడ్డి ప్రసాద్, ఏపూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన మేళాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**- రైతులకు నాణ్యమైన విత్తనాలు, యూరియా అందుబాటులో**



**పాల్వంచ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు ఏర్పాటు చేసిన విత్తన మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు వేదికల్లో ప్రభుత్వం బోనస్ అందించే ఏడు రకాల వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వరి విత్తనాలతో పాటు మినుము, కంది, పెసర, కూరగాయల విత్తనాలను కూడా రైతు వేదికల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే యూరియాను కూడా రైతు వేదికల నుంచే అందజేస్తున్నామని తెలిపారు. రైతులు యూరియా యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. యాప్ వినియోగంపై అవగాహన లేని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా వ్యవసాయ వాలంటీర్లను సంప్రదించి బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. జిల్లాలో యూరియా కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్, నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు అధికారిక కేంద్రాల నుంచే విత్తనాలు కొనుగోలు చేసి నాణ్యతను నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు, ఏడీఏ బి.సుధాకర్ రావు, సొసైటీ చైర్మన్ కొత్తవాల్ శ్రీనివాసరావు, తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, సొసైటీ సీఈఓ, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలి: డీఈఓ వాసంతి



**పాల్వంచ టౌన్, జులై 24, ప్రభాతవార్త:** విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి ఆదేశించారు. ఆమె బుధవారం పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీలో గల పీఎం సిరి (జడ్పీహెచ్ఎస్) బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల ఫేస్ రికగ్నైజేషన్ (ఎఫ్ఆర్ఎస్) ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ నమోదు చేయాలని, అలాగే పాఠశాలలు సమయపాలన పాటించాలని ఆమె అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలను తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్లో నమోదు చేయాలని ఆమె స్పష్టం చేశారు. పాఠశాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా, డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాల పెంపుదల కోసం ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈఓ వాసంతి నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని తరగతుల్లో విద్యార్థుల బోధనా సామర్థ్యాలను పరిశీలించారు. ఆమెతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీరామ్మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అఖిల భారత ఐక్య రైతు సంఘం**



**పాల్వంచ టౌన్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతుల సమస్యలకు సంబంధించిన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు బుధవారం అందజేసింది. ఈ సందర్భంగా ఏఐయూకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. వర్షాకాల పంటల సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో నాణ్యమైన విత్తనాలు, యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని కోరారు. యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకునే విధానం రైతులకు ఇబ్బందిగా మారిందని, దానిని రద్దు చేసి ప్రతి ఎకరాకు కనీసం నాలుగు బస్తాల యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ ఎరువుల ధరల పెరుగుదల వల్ల రైతులపై పెట్టుబడి భారం అధికమవుతోందని, ధరలను నియంత్రించి అందుబాటు ధరల్లో ఎరువులు సరఫరా చేయాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి విత్తనాలు, ఎరువులు, పంట విక్రయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రైతు భరోసా నిధులను సీజన్ ప్రారంభంలోనే విడుదల చేయడంతో పాటు గత బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలు పరిమితులు విధిస్తే రైతులు దళారుల చేతిలో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మొక్కజొన్నతో పాటు ఇతర పంటల కొనుగోలు బకాయిలు, బోనస్ చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పోడు సాగుదార్లకు పట్టాలు మంజూరు చేసి, గిరిజనులు, గిరిజనేతర నిరుపేద రైతుల భూ హక్కులను రక్షి ంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంగాల కల్లయ్య, జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, కల్లూరి కిషోర్, బానోత్ ధర్మ, పందారి వీరబాబు, నకిరేకంటి నాగేశ్వరరావు, రాయబారపు వెంకటేశ్వర్లు, వై. రామారావు, గొంది లక్ష్మణరావు, భూక్య పంతులు తదితరులు పాల్గొన్నారు.




# సభను విజవంతం చేసిన అందరికి కృతజ్ఞతలు...

**- టీబిజికెఎస్ నేత కాపు కృష్ణ**



**కొత్తగూడెం టౌన్, జూన్ 24 ప్రభాతవార్త:** కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం జరిగిన సింగరేణి పరిరక్షణ సదస్సు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిది బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉప నేత, ఉద్యమ నాయకులు తన్నీరు హరీష్ రావు హాజరై సింగరేణి సంస్థకు జరుగుతున్న ఇబ్బందులు కార్మిక వర్గానికి జరుగుతుంది సింగరేణి సంస్థ బాగు కోరుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న రోజుల్లో ఉన్న పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉన్న పరిస్థితులు పి పి టి ద్వారా కార్మిక వర్గానికి తెలియజేసారు. అదే విదంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి, ఎమ్మెల్సీ తాతా మధు కి, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావుకి, కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుకి, మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావుకి, మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ కి, దిండిగల రాజేందర్ కి, ఎర్రోళ్ల శ్రీనివాస్ కి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ్మ కి, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు తెలంగాణ భూమి కార్మిక సంఘం నాయకులకు కార్యకర్తలకు కార్మిక సోదరులకు డివిఆర్ కార్మికులకు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జూలూరుపాడు ఎస్ఐ జీనత్ కుమార్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 24:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, డీఎస్పీ ఆదినారాయణ, సీఐ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మండల పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలపై ప్రత్యేక నిఘా మరియు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ జీనత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లు, దుకాణదారులు మాత్రమే కాకుండా సంబంధిత కంపెనీలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు విక్రయించే వ్యాపారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. దుకాణాలలో ఉన్న స్టాక్ను రోజువారీగా నమోదు చేయడంతో పాటు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు, అమ్మకాల బిల్లులు తనిఖీ సమయంలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. రికార్డుల్లో నమోదు చేసిన వివరాలు, దుకాణంలో ఉన్న స్టాక్ మధ్య ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని అన్నారు. విత్తనాలను ఎంఆర్పీ ధరలకు మించి విక్రయించరాదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి విత్తనానికి సంబంధించి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. రైతులు కోరిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, గ్రామాల్లో తిరుగుతూ అనధికారికంగా విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు తీసుకుని నాణ్యమైన విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు జిల్లాలో పటిష్ట నిఘా కొనసాగుతోందని, అనుమానం ఉన్న సందర్భాల్లో డీలర్ల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

## డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న బోనకల్ ఎస్ఐ మాచినేని రవి




బోనకల్, ప్రభాతవార్త : బోనకల్ మండల పరిధిలోగల ముష్టికుంట్ల గ్రామపంచాయతీ నందు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన యువత చాలా ఆనందంగానూ ప్రవర్తిస్తారని వేరే వారి పట్ల చాలా క్రూరంగా వ్యవహరిస్తారని మొదటి నాలుగు రోజులు వారి కంట్రోల్లో ఉండి తరువాత ఆటోమేటిక్గా మత్తుకు ఎడిట్ అవుతారని యువత మత్తు పదార్థాలకు బానిసై సమాజం పట్ల పెడ ధోరణి పడుతున్నారని ప్రతి గ్రామంలో అలాంటి వారిని గమనించి గంజాయి మొదలగు మత్తు పదార్థాల నిషేధానికి ప్రజలు సమాచారాన్ని ఇచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ఉంచుతామని సమాచారం ఇచ్చిన వారి యొక్క పేర్లను గోప్యంగా ఉంచుతామని అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించారు ఇంటర్నెట్ లో జరుగు అనేక అశ్లీల కార్యక్రమాలు వలన యువత బానిసలై పెడదోవ పట్టకుండా బాధ్యతగల పౌరులు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు వివిధ గ్రామాల నాయకులు పౌరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలి

**- అవగాహన కార్యక్రమంలో పట్టణ సీఐ దోమల రమేష్**

మధిర జూన్ 23 ప్రభాతవార్త



సమాజాన్ని ప్రత్యేకించి యువతను తప్పుదోవ పట్టిస్తున్న మాదకదవ్యాలు నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మధిర పట్టణ సీఐ దోమల రమేష్ కోరారు. బుధవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో మదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, అలాగే ఎన్ డిపిఎస్ చట్టం ప్రకారం ఉండే చట్టపరమైన శిక్షలు గురించి క్లుప్తంగా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరిస్తూ చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లు డ్రగ్స్ వైపు తీసుకెళ్లే విధానంపై విద్యార్థులకు మార్గదర్శనం ఇవ్వడం జరిగింది. మాదక ద్రవ్యాల వినియోగం విద్య, భవిష్యత్ కెరీర్, కుటుంబంపై కలిగించే ప్రతికూల ప్రభావాలను సిఐ రమేష్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**- దెందుకూరులో రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో..**

నష ముక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా మధిర రూరల్ ఎస్సై ఆధ్వర్యంలో. విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని దెందుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ రాకెట్ మత్తుకు అలవాటు పడకుండా మంచిగా చదువుకోవాలని మంచి ప్రయోజకులు కావాలని ఎవరైనా డ్రగ్స్ గ్రామంలోకి వచ్చినట్టు సమాచారం వస్తే తనకు గాని రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్ కు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. యువతకు మంచి భవిష్యత్తు కు ఆటంకంగా నిలిచే మారకద్రబ్యాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పీహెచ్సీ డాక్టర్ చెరుకూరిదివ్యశృతి పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో విద్యా ఉపాధి రంగాలలో విప్లవాత్మక మార్పులు

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం**

మధిర జూన్ 23 ప్రభాతవార్త:




కృత్రిమ మేధస్సు ద్వారా రానున్న రోజుల్లో విద్య ఉపాధి రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటాయని ఐటీ నిపుణుడు బి.కృష్ణ కిషోర్ తెలిపారు. మధిప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో "అన్నఅక్క ఇంటర్న్‌షిప్" కార్యక్రమంలో భాగంగా 5వ సెమిస్టర్ విద్యార్థులకు రెండు రోజుల పాటు ఏఐ డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాల్వంచలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఐటీ నిపుణుడు బి. కృష్ణ కిషోర్ మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధస్సు డిజిటల్ లెర్నింగ్ నూతన సాంకేతిక పరిజ్ఞానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన విద్యార్థులు సమీప పాఠశాలలను సందర్శించి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నూతన సాంకేతికతలపై ప్రత్యక్ష శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు విద్య, ఉపాధి, పరిశోధన రంగాలలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోందని అన్నారు. విద్యార్థులు ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై పట్టు సాధించడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. అలాగే శిక్షణ పొందిన విద్యార్థులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఏఐ ఆధారిత సాంకేతికతలపై శిక్షణ అందించడం ద్వారా సమాజంలో సాంకేతిక అవగాహన పెంపొందించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ నోడల్ అధికారిణులు డా. ఎస్. ఇందిర, డా. పి. సుజాతతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్..

**- బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత..**

**- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

ములకలపల్లి, జూన్ 24 (ప్రభాతవార్త):

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ బుధవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు పోలీస్ అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందితో సమావేశమై పలు కీలక అంశాలపై మార్గనిర్దేశం చేశారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాల కొరత, ఇతర అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా కంప్యూటర్ రూమ్, లాకప్ రూమ్, స్టేషన్ రికార్డులను ఎస్పీ నిశితంగా పరిశీలించారు. కేసులకు సంబంధించిన వివరాలు, రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, కార్యాలయ గదులు, సిబ్బంది వినియోగించే ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ, పరిశుభ్రమైన వాతావరణం ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని కలిగిస్తుందని అన్నారు. స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కల సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవంగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా వినాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగే విధంగా పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాల ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించిన ఎస్పీ, దర్యాప్తును వేగవంతం చేసి కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న రోహిత్ రాజ్, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతాయుతమైన వ్యవహారం ప్రతి పోలీసు అధికారికి ఎంతో అవసరమని అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, పాల్వంచ సీఐ సతీష్, ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్‌తో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## వైటీపీఎస్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

**- భద్రాచలంలో టిజిపిటీజేపీసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల భారీ నిరసన**

**- సేవ్ వైటీపీఎస్ - సేవ్ టీజీజెన్‌కో అంటూ నినాదాలు**

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :




వైటీపీఎస్ లోని ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ విభాగాల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం భద్రాచలంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిజిపిటీజేపీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్రాంచ్ (భద్రాచలం డివిజన్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ గళాన్ని విప్పారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ... వైటీపీఎస్ లో అత్యంత కీలకమైన ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ విభాగాలను ప్రైవేటుపరం చేయడం వల్ల ఉద్యోగుల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల సేవా ప్రమాణాలు క్షీ ణించడమే కాకుండా, సంస్థ భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇలాంటి తరుణంలో ప్రైవేటీకరణ చర్యలకు దిగడం ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టీజీజెన్‌కోను కాపాడుకుంటూ, ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం తామంతా ఐక్యంగా పోరాడతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో డీఈ జీవన్ కుమార్, ఏడీఈలు నరసింహారావు, వేణు, ఏఈలు రాజారావు, ఉపేందర్, రోహిణి, జ్యోతి, సబ్ ఇంజనీర్లతో పాటు భద్రాచలం ఈఆర్వో స్టాఫ్, భద్రాచలం డివిజన్ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే యూనియన్ నాయకులు వెంకటరాజు, రామకృష్ణ, ఉదయ్, పెద్దరాజు, త్రినాథ్ రెడ్డిలతో పాటు అన్ని సెక్షన్ల ఏఈలు, సబ్ ఇంజనీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, సీనియర్ లైన్‌మెన్లు, లైనింగ్ ఇన్స్పెక్టర్లు, లైన్‌మెన్లు, ఆర్టిజన్లు, అన్‌మ్యాండ్ వర్కర్స్, కాంట్రాక్టర్స్, స్పాట్ బిల్లర్స్, పీఏఏ అండ్ పీసీఏలు, ఎస్పీఎం, ప్రైవేట్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## ఆదర్శ వివాహాలే సమాజానికి మేలు...

### - ప్రపంచంలో సివిల్ మ్యారేజ్‌లకు ఆదరణ పెరుగుతుంది

### - సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

**కొత్తగూడెం, జూన్ 24 ప్రభాతవార్త:**






ఆదర్శ వివాహాలు సమాజానికి మేలు అని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రమ కుమారుడు భరత్, సౌజన్యల వివాహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అధ్యక్షత వహించగా బివి రాఘవులు ఆచార్యులుగా జరిపించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ... నేటి సమాజంలో పెళ్లిళ్లు అబ్బాయి, అమ్మాయికి సంబంధం లేకుండా వాణిజ్యపరమైన దృక్పథంతో జరుగుతున్నాయన్నారు. వివాహ వేడుకలకు ఖర్చు విపరీతంగా పెట్టి సామాన్య, మధ్య తరగతిలో జీవితాలపై ప్రభావం చూపించే విధంగా ఉన్నాయని అన్నారు. ఉన్నత వర్గాల వారు వివాహ వేడుకలను అట్టహాసంగా చేస్తున్నారని, దీన్ని చూసి పేద, మధ్యతరగతి వారి పిల్లల వివాహాలను జరిపించి అప్పుల పాలవుతున్న విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధి చెందిన దేశాలలో వివాహ వేడుకలు సాధారణంగా ఉంటాయని, అట్టహాసంగా జరగవని తెలిపారు. భారతదేశంలో మాత్రమే పెళ్లిళ్లు ఇరువర్గాల మధ్య పెళ్ళి తంతుకాకుండా మార్కెట్ లో వస్తువుల కొనుగోళ్ళకి, వేడుకలకు ఎక్కువగా వెచ్చించి, విచ్చలవిడిగా ఖర్చులు పెడుతున్నారని అన్నారు. ఒకప్పుడు చాందస సాంప్రదాయ భవాల పెళ్లిళ్లు జరిగిన తీరును తెలుపుతూ ఆదర్శ వివాహాలు సమాజానికి ఎంతో మేలని అన్నారు. వివాహ అనంతరం భార్యాభర్తల మధ్య అన్యోన్య దాంపత్యం ఉంటుందని, ఆదర్శ వివాహాల వలన స్త్రీ సమనత్వం, మహిళా ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అప్పుడే వారి జీవనం సుఖమయం అవుతుందని తెలిపారు. వివాహ వేడుకలో తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని ఆదర్శ వివాహం చేసుకున్న ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ నున్న నాగేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న టీపీసీసీ కార్యదర్శి నాగ సీతారాములు టీజేఎస్ నాయకులు మల్లెల రామనాథం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఎజె రమేష్ బుగ్గవీటి సరళ కల్యాణ వెంకటేశ్వర్లు విక్రమ్ మాచర్ల భారతి సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ ఎంబీ నర్సారెడ్డి కొక్కెరపాటి పుల్లయ్య కే బ్రహ్మాచారి కారం పుల్లయ్య రేపాకుల శ్రీనివాస్ లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం...

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మార్కెట్ కమిటీ తొలి సాధారణ సమావేశం బుధవారం నిర్వహించారు. నూతన ఏఎంసీ చైర్మన్ లాల్సింగ్ అధ్యక్షన సమావేశంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ భూక్యా జనార్దన్, 12 మంది సభ్యులతో నూతన పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతి మొక్కజొన్న అపరాలు పంటలు కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. చైర్మన్ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

## ఘనంగా సి.ఇ.ఆర్ క్లబ్ రుద్రంపూర్ వార్షికోత్సవ వేడుకలు

**రుద్రంపూర్, జూన్ 24 ప్రభాతవార్త:**

సి.ఇ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ వార్షికోత్సవ వేడుకలు బుధవారం సాయంత్రం రుద్రంపూర్‌లోని సి.ఇ.ఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎంవి. నరసింహారావు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులలో ఐక్యత, స్నేహభావం, సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో సి.ఇ.ఆర్ క్లబ్‌లు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వినోదంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా క్లబ్‌లు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తు లో కూడా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని క్లబ్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ సుధాకర్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సత్తుపల్లి, కోటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి సత్తుపల్లి, వి సీతారాం



జాయింట్ సెక్రెటరీ సి.ఇ.ఆర్ క్లబ్, ఏ ఉపేంద్ర బాబు జనరల్ సెక్రటరీ (సీఎంవో ఏఐ) కొత్తగూడెం ఏరియా, ఎల్. తిరుపతి (పర్సనల్ మేనేజర్), జి హరీష్ (డివైపిఎం), ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ చిలక రాజయ్య, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ భూక్య రమేష్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, సి.ఇ.ఆర్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి...

### - జెడ్పి సీఈఓ నాగలక్ష్మి

**కొత్తగూడెం, జూన్ 24 ప్రభాతవార్త:**



కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జెడ్పి సీఈఓ నాగలక్ష్మి సూచించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో పనిచేస్తున్న పర్యవేక్షకుల (సూపరింటెండెంట్లు) నెలవారీ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రజలకు సంబంధించిన సమస్యలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండలాల వారీగా ఖాళీ పోస్టుల వివరాలు, కోర్టు కేసుల స్థితి, తనిఖీ నివేదికల అమలు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, ప్రత్యేక గ్రాంట్ల ప్రగతి, ఆడిట్ అభ్యంతరాల పరిష్కారం, గ్రామ స్వరాజ్ డే బుక్ అప్‌డేట్, ఎన్నికల ఓటర్ల మ్యాపింగ్, జీపీడీపీ/బీపీడీపీ కార్యాచరణ ప్రణాళికలు, ఇతర ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలు, ప్రజా పాలనప్రగతి ప్రణాళిక నివేదికలు మరియు వార్షిక పరిపాలనా నివేదికలపై సమీక్ష నిర్వహించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అంశాలను సకాలంలో పూర్తి చేసి, సంబంధిత నివేదికలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీ ఈ వో బి. అప్పారావు, సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో టిడిపి నేత భార్య మృతి

**చుంచుపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:**




అనారోగ్యంతో బాధపడుతూ మండలంలోని బాదావత్ తండా పంచాయతీ చెందిన టిడిపి సీనియర్ నేత హరిలాల్ భార్య నానుకమ్మ బుధవారం మృతి చెందారు. రాజకీయంగా అందరితో సన్నిహితంగా ఉండే హరిలాల్ ప్రతి ఒక్కరికి సుపరిచితులు కావడం, ఆయన కుటుంబంతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరు, పుర ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు ఆమె మృతి వార్త తెలుసుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. బాదావత్ నానుకమ్మ మృతితో బాదావత్ తండాలో తీవ్ర విషాదం నెలకొంది. బంధువులు కుటుంబ సభ్యులు ఆప్తులు మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ తరలి వచ్చి తమ సంతాపం తెలిపారు.





## నేడు నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీ...

**కొత్తగూడెం టౌన్, జూన్ 24 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జూన్ 25న ఉదయం 9 గంటలకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత తెలిపారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించబడునని, పోలీస్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయగలరని కోరారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. డి.రామారావు



**ఖమ్మం వైద్య విభాగం,జూన్ 24(ప్రభాతవార్త):**
జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28 29 30 తేదీలలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఐ డి ఓ సి లోని మొదటి అంతస్తులో గల ప్రేరణ మీటింగ్ హాల్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా డా. రామారావు మాట్లాడుతూ.... పట్టణ ప్రాంతాలలోని మురికివాడలు (స్లం ఏరియాస్ ), వలస మరియు సంచార జనాభా (మొబైల్ పాపులేషన్ ), రవాణా కూడళ్ల (ట్రాన్సిట్ పాయింట్స్ ) మరియు అధిక ప్రమాద ప్రాంతాలు (హై రిస్క్ ఏరియాస్ ) ను ముందస్తుగా గుర్తించటం జరిగిందని, గుర్తించిన అట్టి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, నిర్మాణ ప్రదేశాలు, ఇటుక బట్టీలు, వలస కార్మికులు అధికంగా నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఇంటింటి సర్వేలు 29, 30 తేదీలలో నిర్వహించి అర్హులైన పిల్లలను గుర్తించి, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, కార్యక్రమ అధికారి డా. ప్రతాప్ సంపత్ కుమార్, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వేణు మాధవరావు పాల్గొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రజలు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైతు వేదికలలో విత్తన మేళా

- జిల్లా మొత్తం 129 వేదికలలో రైతు మేళాలు
- రైతు వద్దకే అన్ని రకముల విత్తనాలు, నానో యూరియా, డిఏపి అందుబాటులో



**ప్రభాతవార్త వ్యవసాయం జూన్ 24:**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలో మంగళవారం నుంచి మొదలైన రైతు మేళ లో పత్తి, మిరప, వరి, పెసర, కంది, కూరగాయలు, నువ్వులు, తృణధాన్యాలు విత్తనాలు మరియు నానో యూరియా, నానో డి ఎ పి. రైతు వేదికలో స్టాల్లు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఉంచారు. జిల్లా మొత్తం దశలవారీగా 129 వేదికలలో రైతు మేళాలు విస్తరిస్తారని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. వరిలో రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇచ్చే 7 సన్న రకాలైన బి పి టి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, జై శ్రీరామ్, సాంబ మసూరి, 44 సిద్ధి, వరంగల్ సన్నాలు, 2638, కూనారం సన్నాలు, తదితర సన్న రకాలను మాత్రమే వేయాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఈ రైతు వేదికలను జిల్లా వారిగా కృషి విజ్ఞాన కేంద్రం, తెలంగాణ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సహకార సంఘాల సహకారంతో అంశాల వారీగా విస్తరిస్తూ, వారం రోజులు విత్తన మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేశారు. అలాగే సబ్సిడీలో దొరికే వ్యవసాయ పనిముట్లు కూడా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా రైతులకు విత్తనాలు, ఎరువులు అన్నీ ఒకే వేదికలో ఉంచటం వలన రైతులకు అవగాహన కలుగుతుందని అన్నదాతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కంపెనీ ప్రతినిధులు , అగ్రి ఇన్పుట్ డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత భవిష్యత్తు అంధకారం

- అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ భాను ప్రకాష్



**ఖమ్మం అర్బన్, జూన్ 24(ప్రభాతవార్త):**
మాదకద్రవ్యాలకు యువత భవిష్యత్తు అంధకారంలోకి పోతుందని,మాదక ద్రవ్యాలను నిర్మూలించి భావితరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ అన్నారు. బుధవారం నగరంలోని నారాయణ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు..మాదకద్రవ్యాలకు బానిసలవడం వల్ల యువత భవిష్యత్ పూర్తిగా నాశనమవుతుందని, చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఇన్స్పెక్టర్ సూచించారు.మత్తు పదార్థాల నివారణ కోసం యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్లుగా సహకరించాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లైన్మెన్‌గా పదోన్నతి పొందిన జగదీష్ బాబు



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**
విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న వి. జగదీష్ బాబు అసిస్టెంట్ లైన్మెన్ గా పదోన్నతి పొందిన సందర్భంగా భద్రాచలం సెక్షన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏఈ రాజారావు సమక్షంలో జగదీష్ బాబు నూతన బాధ్యతల్లో చేరారు తనతో పాటు పనిచేసిన సహ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు విద్యుత్ శాఖ సిబ్బంది శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. జగదీష్ బాబు తన సేవా కాలంలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కొనియాడారు. పదోన్నతితో మరింత బాధ్యతగా విధులు నిర్వహించి విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ నరసింహారావు, సబ్ ఇంజనీర్ హరి, టౌన్ 3 ఏరియా లైన్ స్పెక్టర్ శ్రీను, లైన్మెన్ త్రినాథ్ రెడ్డి , రైతు సంఘం అధ్యక్షుడు అబ్బినేని శ్రీనివాస్, వార్డు సభ్యులు కాపూరు గోపి, కొండవీటి చిరంజీవి, ఫోర్ మెన్లు వెంకట్రాజు, మూర్తి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, రమేష్, లైన్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, ఉదయ్, లైన్మెన్ వర్మ రాజు, అసిస్టెంట్ లైన్మెన్లు శ్రీనివాస్, కలీం, ఎమర్జెన్సీ టీం సభ్యులు యుగంధర్, మురళి, శంకర్, స్పాట్ బిల్లర్లు సుబ్రహ్మణ్యం,కిరణ్, రాజు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

- అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు
- డ్రగ్స్ సమాజంపై దుష్ప్రభావాలు: ఎస్ఐ రామకృష్ణ

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 24, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక , అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా, స్థానిక ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన ఈగిల్ ఫోర్స్ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఐ. రామకృష్ణ, ఎనిమిది , తొమ్మిదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యం సమాజంపై వాటి దుష్ప్రభావాల గురించి ఆయన వివరించారు. విద్యార్థులు తమ జీవితంలో బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. వివిధ రకాల మాదకద్రవ్యాల గురించి, వాటిని వాడటం లేదా రవాణా చేయడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన ఇబ్బందుల గురించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో భాగంగా సైబర్ నేరాల పట్ల కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటరాక్టివ్ సెషన్ ద్వారా విద్యార్థులు అడిగిన సందేహాలకు ఎస్.ఐ. సమాధానాలు ఇచ్చారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జఫర్ మతీన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వారోత్సవాల కార్యక్రమం యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషించింది.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- ఖమ్మం టౌన్ ఏసిపి రమణ మూర్తి



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితంలో దుష్పరిణామాలు ఎదురవుతాయని.. విద్యార్థులు, యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సూచించారు. బుధవారం నగరంలోని ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలు, జీవనంపై చూపే ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు మాదకద్రవ్యాల నివారణలో భాగస్వాములై మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీలలోని విజేతలకు టౌన్ ఏసీపీ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలలో అపరిశుభ్రత పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

- పరిశుభ్రత, నిర్వహణలో నిరక్ష్యాన్ని సహించేది లేదు
- కంప్యూటర్ ఇన్ స్పెక్టర్ కాంట్రాక్టు రద్దు చేయాలని ఆదేశాలు
- 24 గంటల్లో పూర్తిస్థాయిలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలి
- ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి
- భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్





**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 24:** అశ్వాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృతంగా పర్యటించి పాఠశాలలు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, పాఠశాల ఆవరణను పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్లు దుమ్ము, ధూళి తో అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం పాఠశాల సందర్శన సందర్భంగా ఇదే అంశంపై సూచనలు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సక్రమంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయమై సంబంధిత సీటీవోతో ఫోన్‌లో మాట్లాడి కంప్యూటర్ ఇన్‌స్పెక్టర్ కాంట్రాక్టును రద్దు చేయాలని ఆదేశించారు.

### - అపరిశుభ్రత పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని గది, వంటశాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం లేదని గుర్తించి హాస్టల్ వార్డెన్‌ను వివరణ కోరారు. విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాలను తనిఖీ చేసిన సందర్భంగా అక్కడ కూడా పరిశుభ్రత లోపాలను గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుని గది మినహా పాఠశాలలోని మిగతా అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించిందని అసహనం వ్యక్తం చేశారు . పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల తదితర ప్రాంతాల్లో 24 గంటల్లో పూర్తిస్థాయిలో పరిశుభ్రత చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత లోపాలు, మెనూ అమలులో నిరక్ష ్యంపై హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ చేయాలని ఆదేశించారు.

### - నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలి

గొందిగూడెం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజన నాణ్యత, మెనూ అమలుపై వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకుని, హాజరు నమోదును యాప్ ద్వారా పరిశీలించారు. విద్యార్థుల హాజరును ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

### - ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

అశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి చేపడుతున్న సర్వే విధానం, దరఖాస్తుల పరిశీలన, యాప్ ద్వారా వివరాల నమోదు తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వివరాలను నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి సర్వే నిర్వహించాలని, అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం కూడా సర్వేకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాప్‌లో నమోదు చేసే వివరాలు ఖచ్చితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు నమోదైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరించాలని సూచించారు. సర్వే పురోగతిని ఎంపీడీవో జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అశ్వాపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మొత్తం 3,448 దరఖాస్తులు ఎల్1 స్థాయిలో ఉన్నాయని, వాటిలో 2,075 దరఖాస్తుల సర్వే పూర్తయిందని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 409 గుడిసెలను గుర్తించినట్లు వివరించారు. మిగిలిన దరఖాస్తుల సర్వేను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు, సంబంధిత శాఖల అధికారులు, ఆయా గ్రామ పంచాయతీ ల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితులను ఎదుర్కోవటానికి డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్
- డిడిఆర్ఎఫ్ అగ్నిమాపక శాఖల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఎస్పి



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 24;**

డిడిఆర్ఎఫ్ బృందాలు విపత్కర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలబడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు వద్ద డిడిఆర్ఎఫ్ అగ్నిమాపక శాఖల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సందర్శించి శిబిరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బంది కి అందుతున్న శిక్షణా తీరును పర్యవేక్షి ంచారు. రాబోయే వర్షాలదృష్ట్యా సంభవించే వరదల్లో ప్రమాదవశాత్తు చిక్కుకున్న బాధితులను రక్షి ంచడానికి జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిడిఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, అశ్వాపురం సిఐ ఎల్లయ్య, ఆపరేషన్ ఆర్ ఐబి రవి, ఎస్సై రాజేష్, అగ్నిమాపక అధికారులు, డిడిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన బీటీపీఎస్ సీఈ బిచ్చన్న



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:**

మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం బిటీపీఎస్ సీఈ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (ధిళిఖి) నిధుల కింద రూ.1.45 లక్షల చెక్కును బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడంఅభినందనీయమన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని, మరిన్ని సంస్థలు విద్యా రంగ అభివృద్ధికి సహకరించాలని కోరారు. బిటీపీఎస్ సీఈ బిచ్చన్న మాట్లాడుతూ, కళాశాలలో అవసరమైన అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు వినియోగిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

- మణుగూరు శ్రీవేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త జూన్ 24:**




మణుగూరులోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 25 లక్షల నిధులతో ఈ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని భూమిపూజ నిర్వహించి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధితో పాటు, భక్తులకు, స్థానిక ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు. పాత మణుగూరు పరిసర ప్రాంత ప్రజల చిరకాల కోరికను దృష్టిలో ఉంచుకుని ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే, గ్రామంలో జరిగే సామాజిక, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, వివిధ శుభకార్యాలకు స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్ అధ్యక్షులు, జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, 14 టైర్ యూనియన్ నాయకులు, గుమస్తాల సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరులో హ్యాండ్ బోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాత వార్త, జూన్ 24:**



మణుగూరులో స్థానిక ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాండ్ బోర్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఏర్పాటు చేసిన ఈ హ్యాండ్ బోర్ ద్వారా తాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫిష్ మార్కెట్ ప్రాంతంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని సమీక్షి ంచారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై పోలీసుల ఉక్కుపాదం

**- నార్కోటిక్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు**

**- యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై అప్రమత్తం కావాలి: డీఎస్పీ వెంకన్న బాబు**

**ఇల్లందు, జూన్ 24, ప్రభాతవార్త:**





డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్న బాబు స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో బుధవారం ఇల్లందు పట్టణంలోని పలు దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ మహమ్మారి యువతను లక్ష్యంగా చేసుకుని విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువకులు తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఒకసారి డ్రగ్స్ బారిన పడిన వ్యక్తులు వాటి నుంచి బయటపడటం చాలా కష్టమని, శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. డ్రగ్స్ సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేసిన ఆయన, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా, అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ రహిత ఇల్లందు, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ సురేష్, పోలీసు సిబ్బంది, నార్కోటిక్ విభాగం అధికారులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## నెల్లిపాక రెవిన్యూ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలి

**- ఆడబిడ్డ పసుపు కుంకుమ కానుక కూ అడ్డంకిగా నిషేధిత జాబితా**

**- నెల్లిపాక సొసైటీ మాజీ చైర్మెన్ మర్రి మల్లారెడ్డి**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 24:**



అశ్వాపురం మండలం లోని నెల్లిపాక రెవిన్యూ పరిధిలోని రైతుల యొక్క సర్వే నంబర్స్ 190,450,433,997 లోని రైతుల భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు,మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం వారు అశ్వాపురం మండలకేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్,జిల్లా రెవిన్యూ యంత్రాంగం నెల్లిపాక రెవిన్యూ పరిధిలోని కొన్ని సర్వే నెంబర్ కు సంబంధించిన భూములను నిషేధిత జాబితా లో ఉంచారని,గత కొన్ని దశాబ్దాల నుండి ఈ సర్వే నెంబర్లు గల రైతులకు పట్టాలు ఉండటం పాటు, అనువంశిక పట్టాదారులు గా ఉన్నారన్నారు.అలాగే కొంత మంది రైతులకు ప్రభుత్వం ద్వారా అసైన్మెంట్ పట్టాలు ను కూడా కలిగి ఉన్నారన్నారు.ఈ సర్వే నెంబర్లను నిషేధిత జాబితా ఉంచిన కారణంగా రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,పేదింటి రైతులు తమ ఇంటి ఆడబిడ్డకు పెళ్లి కానుక గా తమకున్న ఈ కొద్దిపాటి భూమిని పసుపు కుంకుమ కానుకగా ఇచ్చి అత్తవారింటికి సాగనంపుదామన్నా ఈ భూములు వారసత్వం గా మారక తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆడబిడ్డ పెళ్ళికి కూడా ఈ నిషేధిత జాబితాలో భూములు ఉండి అడ్డంకిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వీరంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న చిన్న సన్నకారు రైతులేనని,కరువైనా,కష్టమైనా,వారికి ఈ భూమి మాత్రమే ఆధారమని, రైతులు తమ అవసరానికి అమ్మకాలు కొనుగోలు జరగకుండా ఇబ్బందులు పడటం పడుతున్నారని, ప్రభుత్వం,రెవిన్యూ అధికారులు ఆ సర్వే నెంబర్లను నిషేధిత జాబితా నుండి తొలగించడం ద్వారా ఈ భూములకు క్రయ, విక్రయాలు జరిగి రైతులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు.రైతుల శ్రేయస్సు దృష్ట్యా నెల్లిపాక రెవిన్యూ పరిధిలోని ఇట్టి భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని, ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి తో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరారు.

## జాతీయ పక్షికి విద్యార్థుల అభయహస్తం

**- కుక్కల బారి నుంచి నెమలిని రక్షించిన పాఠశాల సిబ్బంది**

**- వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఎంఈఓ ఉమాశంకర్**



**ఇల్లందు, జూన్ 24, ప్రభాతవార్త:**

కుక్కల బారి నుంచి ప్రాణాపాయ స్థితిలో ఉన్న జాతీయ పక్షి నెమలిని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సకాలంలో రక్షించి మానవత్వాన్ని చాటారు. ఈ ఘటన బుధవారం ఇల్లందు మండల పరిధిలోని యంపీపీఎస్ సుభాష్‌నగర్ పాఠశాలలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం, కుక్కలు వెంబడించడంతో భయాందోళనకు గురైన ఓ నెమలి పాఠశాల ఆవరణలోకి చేరింది. పరిస్థితిని గమనించిన స్కావెంజర్, విద్యార్థులు అప్రమత్తమై నెమలిని సురక్షితంగా పట్టుకుని పాఠశాల వంటగదిలో ఉంచి రక్షించారు. అనంతరం విషయాన్ని ఇల్లందు ఎంఈఓ ఉమాశంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.దీంతో అటవీ శాఖ ఎఫ్ఎస్‌వో గుగులోత్ తారా సింగ్, బీట్ ఆఫీసర్ బాలకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని నెమలిని స్వాధీనం చేసుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఉమాశంకర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రమాదంలో ఉన్న జాతీయ పక్షిని రక్షించిన పాఠశాల సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రకృతి సంపదను కాపాడేందుకు చిన్నారుల్లోనూ అవగాహన పెంపొందడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ దేవదత్తం, ఉపాధ్యాయులు ఆంగోత్ రమేష్, స్వరూప, కృష్ణవేణి, సుశీల, సీఆర్పీ శేఖర్, సుమలత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో భారీ క్రేన్లను ప్రారంభించిన జీఎం దుర్గం రాంచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా రూ. 65.75 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 3 భారీ క్రేన్లను బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ ప్రారంభించారు. మణుగూరు ఏరియా పీఆర్ఓ ఆఫీస్ నుండి ఒక క్రేన్‌ను, మణుగూరు ఓపెన్ కాస్ట్ (ఓసి) అవసరాల నిమిత్తం మరో 2 క్రేన్లను ఆయన జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం మూడు క్రేన్లను రూ. 65,75,112 ల వ్యయంతో కొనుగోలు చేసినట్లు ఇందులో ఒక్కో క్రేన్ విలువ రూ. 21,91,704లు అని జీఎం తెలిపారు. అనంతరం మణుగూరు ఓసిపి కార్మి గదిలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం రూ. 2.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా రెస్ట్ రూమ్ ను జీ ఎం దుర్గం రాంచందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గనుల్లో పనిచేసే మహిళా సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏజీఎం అండ్ పీకే ఓసీ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి డి. వెంకట రామారావు, ఏజీఎం(పర్సనల్) ఎస్. రమేష్ బాబు, ఏరియా ఇంజనీర్ డి. మధన్ మోహన్, ప్రాజెక్ట్ అధికారులు (ఎంపికేఓసి) ఈ. శ్రీనివాస్ రావు, ఏరియా యూనియన్ నాయకులు వై. రాజగోపాల్ రావు, వి. కృష్ణం రాజు, సివిల్ ఇంజనీర్ రావి మధుసూదన్ రావు, విమల్, సతీష్, డి. శశి శేఖర్, ఎస్. చంద్రశేఖర్, సివిల్ సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, ఓసి2, పీకేఓసి గనుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు పారిశుధ్యం- క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

***రఘునాథపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :***

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికోసం విద్యాప్రమాణాల పెంపుతోపాటు పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, క్రీడాసదుపాయాలు, ప్రయోగశాలల అభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ జెడ్పీహెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యా ప్రమాణాలు, విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించారు. 6,7వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస నైపుణ్యాలను స్వయంగా పరీక్షించారు. ప్రతీ విద్యార్థిలో ప్రాథమిక అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతిగదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టంచేశారు.

## అత్యంత భక్తి శ్రద్దలతో ఎమ్మెల్యే పాయం ప్రత్యేక ప్రార్థనలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24:**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో నిర్వహించిన సాంప్రదాయ పీరిల ఉత్సవాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిరిల వద్ద ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశం భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమని, మత సామరస్యం సమాజ పురోగతికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ నిర్మాణం రైతులకు ప్రయోజనకరం..

**కలెక్టర్ దివాకర టీఎస్‌పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలీలన**

*కొణిజర్ల జూన్ 24 ప్రభాత వార్త :*

ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో పామాయిల్ సాగు చేసే రైతులకు ఎంతో ప్రయోజన కరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామం వద్ద ప్రముఖ మల్టీనేషన్ కంపెనీ గోద్రెజ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి మౌలిక వసతులు యంత్ర పరికరాల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచే



క్రమంలో వైరా నియోజకవర్గంలో ప్రభుత్వం ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయడం జరుగు తుందన్నారు. ఫ్యాక్టరీకి అనుసంధానంగా ఆధునిక సీడ్ రీసెర్చ్ సెంటరు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీవల్ల పామాయిల్ రైతులకు సాంకేతికపరమైన సలహాలు సూచనలు అందే అవకాశం ఉంటుందన్నారు. సాగుతో స్థిరమైన ఆదాయం పొందవచ్చు అన్నారు.ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో మూడేళ్ళ పాటు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణంతో జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.....

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపిడిసి కమిటీ...**

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టు పక్కన ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపిడిసి( కాలేజ్ ప్లానింగ్ డెవలప్మెంట్ కమిటి) సభ్యులు కోరారు. కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.రమేష్ అధ్యక్షతన సిపిడిసి కమిటి సమావేశం జరిగింది. కళాశాల అభివృద్ధి నూతన కోర్సులు, మౌలిక వసతులు, తదితర అంశాలపై చర్చించారు. కళాశాలలోని వసతులు, అధ్యాపకుల సేవలు, భోదన, కళాశాల ప్రగతి పట్ల కమిటి సభ్యు లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళా శాలలో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులు , మౌలిక వసతులు, డిజిటల్ లైబ్రరీ , కంప్యూటర్ ల్యాబ్, టిఎస్కేసి సెంటర్, అనుభవం, అర్హత గల అధ్యాపకులు ఉన్నారని ఈ అవకాశా లనువిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దమ్మపేటలో ఉచిత వైద్య శిబిరం

*దమ్మపేట, జూన్ 24, ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో సత్తుపల్లి న్యూ స్టార్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ సురేష్ రామాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ముక్కు, చెవి, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ ముదిశెట్టి ఉమేష్, జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన



ప్రముఖ వైద్యురాలు డాక్టర్ లహరి భీమిరెడ్డి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా డా. సురేష్ రామాల మాట్లాడుతూ సత్తుపల్లిలో మొట్టమొదటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేశామని, చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని విభాగాల్లో నైపుణ్యం కలిగిన వైద్యులతో 24 గంటల పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట, మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు ధార మల్లిఖార్జున రావు, పసుమర్తి రామభద్రం, బచ్చు రవిచంద్ర, పోలిశెట్టి శివకుమార్, మహంకాళి జగదీష్, న్యూ స్టార్ మల్టీ స్పెషాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్మపేట దేవాలయ భూములకు వేలంపాట

*దమ్మపేట, జూన్ 24 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం, శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయాల భూముల కౌలు వేలం పాటను బుధవారం ఖమ్మం దేవాలయం ఇన్స్పెక్టర్ ఆనంద్, దేవాలయం ఈవో సూర్య ప్రకాష్ రావు నిర్వహించారు. శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం 11 ఎకరాల వ్యవసాయ భూములకు మూడు



సంవత్సరాల కాలానికి కౌలు వేలం పాట జరగ్గా మొద్దులగూడెం గ్రామానికి చెందిన జువ్వా రాంబాబు ఒక సంవత్సరానికి రూ.2,80,000/ ల చొప్పున దక్కించుకున్నారు. అదే విధంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం 11.09 ఎకరముల భూములను కౌలుకు వేలం పాట వేయగా దమ్మపేట గ్రామానికి చెందిన తాళ్ల వెంకటేశ్వరావు ఒక సంవత్సరానికి రూ.1,35,000/ లకు దక్కించుకున్నారు. ఈ వేలం పాట కౌలు మూడు సంవత్సరాలు ఉంటుందని, ప్రతి సంవత్సరం రూ.1,35,000/ రూపాయలు చొప్పున చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ పానకాల సత్యనారాయణ, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పసుమర్తి సత్యనారాయణ (సత్తిపండు), దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాకనాటి శ్రీనివాసరావు, చిన్నశెట్టి రమేష్, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ గిర్దావర్ గా వసీం అహ్మద్ బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ జూన్ 24 :ప్రభాతవార్త*

తల్లాడ గిర్దావర్గా సయ్యద్ వసీమ్ అహ్మద్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు మొన్నటి వరకు గిర్దావర్గా విధులు నిర్వహించిన కాజా మొయినుద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ గా పదోన్నతి కల్పించగా కూసుమంచి డీటీగా బదిలీ అయ్యారు గత వారం రోజుల నుండి సర్టిఫికెట్ల కోసం విద్యార్థులతో పాటు సాధారణ పౌరులు ఇబ్బందులు పడుతుండగా ఈ విషయం పత్రికల్లో రావడం తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తిరుమలాయపాలెం సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న వసీం అహ్మద్ను తల్లాడకు బదిలీ చేశారు రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన తల్లాడ మండలంలో గిర్దావర్గ విధులు నిర్వహించడం కత్తి మీద స్వాము లాంటిది మండలంలో ఇద్దరు గిర్దావర్లు ఉండాల్సి ఉండగా ఒక్కరికి మండలం బాధ్యతలు అప్పగించడం కొంతమేరకు ఇబ్బందిగానే



చెప్పవచ్చు మండలంలో అనేక జటిల సమస్యలతో పాటు రాజకీయంగా నాయకుల తలనొప్పి కూడా అధికంగా ఉండే తల్లాడ మండలం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్గా వసీం అహ్మద్ ఎంతవరకు రాణిస్తా రో వేచి చూడాల్సి ఉండగా ప్రధానంగా పిల్లలకు సమస్య లేకుండా సర్టిఫికెట్లు మంజూరులో జాప్యం లేకుండా చూస్తే సగం సమస్యలు పరిష్కారమైనట్లే.




# గాయత్రి ఆశ్రమం సిల్వర్ జూబ్లీ వేడుకలు

*దమ్మపేట రూరల్ జూలై 23 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి ఆశ్రమం సిల్వర్ జూబ్లీ వేడుకలను



పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆశ్రమ గురూజీ నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారుజాము 5 గంటలకు కభిషేకము, ధూప్ హారతి, కుంకుమ పూజ గురూజీ అమ్మ దంపతులు నిర్వహించారు. గాయత్రి అమ్మవారి 25వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, కొత్తగూడెం వారిచే అన్నమయ్య కీర్తనలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం భక్తులకు అన్న అమృత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల కు గురూజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 12వ వార్డులో డ్రైనేజీ పూడిక తీత

*దమ్మపేట రూరల్ జూన్ 24 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని 12వ వార్డు లో బుధవారం సర్పంచ్ పగడాల రమాదేవి ఆధ్వర్యంలో 12 వార్డ్ సభ్యురాలు దాసరోజు సరిత డ్రైనేజీ పూడికతీత పనులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 12 వార్డు ప్రజలు డ్రైనేజీ పూడికతీతను గత పది సంవత్సరాలుగా ఎవరు చేయలేదని నేడు పంచాయతీ పాలకవర్గం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీలు శుభ్రం చేయడం, డ్రైనేజీ పూడిక తీయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నూతన ఎంపీడీఓగా వాల్మీకి కిషోర్ బాధ్యతల స్వీకరణ

*అశ్వారావుపేట రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వాల్మీకి కిషోర్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ముదిగొండ మండలంలో మండల పంచాయతీ అధికారిగా సేవలం దించారు. ఇటీవల ఆయన పదోన్నతి పొందిన అనంతరం, ప్రభుత్వం ఆయనను అశ్వారావుపేట ఎంపీడీఓగా నియమించింది. ఈ నేపథ్యంలో ఆయన నేడు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వాల్మీకి కిషోర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల పరిషత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.






# సత్తుపల్లికి హెలికాప్టర్ ద్వారా వచ్చిన కేటీఆర్...





సత్తుపల్లి జూన్ 24 ప్రభాతవార్త : సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి నేరుగా హెలికాప్టర్ ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ జేవిఆర్ డిగ్రీ కళాశాలలో ఎలిప్యాడ్ వద్ద అనుకున్న సమయం కంటే ఒక గంట లేటుగా రావడం జరిగింది. హెలికాప్టర్ దిగగానే మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చ నాగేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పొడి మహేష్ , తదితర ప్రముఖులు స్వాగతం పలికి సిద్దారం రోడ్ లో ఉన్న ఎంఆర్ గార్డెన్ కు ర్యాలీగా బయలుదేరారు. మార్గ మధ్యలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగి మాజీ మంత్రి కేటీఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద గజమాలను క్రేన్ సహాయం తో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ ఆ పార్టీ శ్రేణులు కేటీఆర్ కు గజమాల వేశారు. అనంతరంపార్టీ గార్డెన్ వరకు కేటీఆర్ ను ర్యాలీగా తీసుకొచ్చారు. ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కొత్తూరు ఉమామహేశ్వరావు, బిఆర్ఎస్ నాయకులు మల్లూరు అంకమరాజు, వనమా వాసు, వల్లభనేని పవన్, కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు ప్రసాద్ బాబు, కౌన్సిలర్ వీరపనేని రాధిక బాబి,పలువురు నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

పెనుబల్లి, జూన్ 24, ప్రభాతవార్త: మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎం బంజర్ ఎస్ఐ కే. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు కీలకపాత్ర వహించి డ్రగ్స్ కి దూరంగా ఉంటూ డ్రగ్స్ ఉపయోగించే వారి సమాచారాన్ని కూడా తెలియజేయాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలై అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకున్న వారవుతారని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మీ బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఒ రత్నాకర్, ఏపీవో బి నాగేశ్వరరావు, డ్రగ్స్ కౌన్సిలర్ దుర్గ, తిరుమలయ్య, కాషా రావు, భాస్కర రావు, అహ్మద్, ఏ ఎస్ ఐ చెన్నారావు, మోహన్ బాబు, శైలజ,ప్రియాంక, సుప్రియ, మీనా,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టి కృషితో క్షేత్రస్థాయిలోకి సేవలు

కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త: ఐసిడిఎస్ లో పనిచేస్తున్న సిబ్బంది సమిష్టి కృషితో గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులకు క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రమీల అన్నారు. కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఒ నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో ప్రమీల మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా ఐసిడిఎస్ కు ఉద్యోగులు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కల్లూరు ప్రాజెక్టు లో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. సిడిపిఒ నిర్మలా జ్యోతి మాట్లాడుతూ కల్లూరు ప్రాజెక్ట్ అన్ని విషయాలలో క్షేత్రస్థాయిలో అంగన్వాడి టీచర్ల నుంచి సూపర్వైజర్లు సేకరించిన రిపోర్టులను ఉన్నత అధికారులకు అందించడంలో సహకరించిన ఏ సి డి పి ఓ లు, సూపర్వైజర్లు, ఆఫీస్ సిబ్బంది క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్, సిబ్బంది, ఆఫీస్ అపార్ట్మెంట్స్ ని అభినందించారు. బదిలీపై వెళ్లిన ఏసీడీపీఓ నవ్య, సూపర్వైజర్లు సంధ్యారాణి, సత్యవతి, సీనియర్ అసిస్టెంట్ శివరామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ వృద్వి, సభార్డినేట్ రామును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఒ లు సునీత మెహరున్నీసా బేగం, పద్మ ,కృష్ణ శ్రీ, ఆఫీస్ సిబ్బంది ముత్తయ్య, శ్రీనివాసరావు, అస్పృత్ జిల్లా పోషణ అభియాన్ కొమ్మినేని బాబు, శ్రీనివాస్, సబిరా, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్

కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త: కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి బుధవారం సంయుక్తంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అందిస్తున్న పోషకాహార విలువలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. భోజనం నాణ్యతగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించేందుకు చైర్మన్, కమిషనర్ విద్యార్థులతో కలిసి కింద కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. ఆహారం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో వండాలని, మెనూ ప్రకారం అన్ని పోషకాలు ఉన్న ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ యాస నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం కప్పతల్లి ఆట

గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త: రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ వానల జాడ లేకపోవడంతో గ్రామాల్లో అప్పుడే ఆందోళన మొదలైంది. ఈసారి సకాలంలో వానలు కురవాలని దేవుళ్లకు మొక్కుకుంటున్నారు. మహిళలు కోలాటాలు ఆడుతున్నారు. గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేస్తున్నారు. వెనకటి రోజుల్లో లాగా కప్పతల్లి ఆటలు కూడా ఆడుతున్నారు. మండలంలోని బొద్దుగొండ శివారు చిల్లగండి తండాలో బుధవారం చిన్నారులు కప్పతల్లి ఆట ఆడారు. వానలు సమృద్ధిగా కురవాలని దేవతలను ప్రార్థిస్తూ తండాలోని వీధుల్లో డప్పు చప్పుళ్ల మధ్య కప్పతల్లిని ఊరేగించారు.

# ప్రధాని మోడీపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన సుధాకర్ రెడ్డి...



సత్తుపల్లి జూన్ 24 ప్రభాతవార్త: ప్రపంచ ప్రజల మెచ్చే నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీపై సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని బిజెపి జాతీయ నాయకులు, తమిళనాడు కర్ణాటక సహఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగిలేటి సుధాకర్ రెడ్డి బుధవారం తీవ్రంగా ఖండించారు. దేశ ప్రజల సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడుతున్న నాయకుడని అలాంటి నాయకుడిని ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో కల్పిత కారణాలు ఫోటో మార్పింగులు అసత్య ఆరోపణలను ప్రచారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యం అని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ఆయన అందిస్తున్న నాయకత్వాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కావాలని తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇటువంటి దుష్ప్రచారం పోస్టులు గ్రాఫిక్స్ వీడియోలు కనిపించిన వెంటనే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు బాధ్యతగల పౌరులు వాటిని జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ కి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని డాక్టర్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అసత్య ప్రచార రాజకీయాలను దేశ ప్రజలు తిరస్కరించాలని ఈ సందర్భంగా డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# 1.65 కోట్ల బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,ప్రభాతవార్త,జూన్ 24;



అశ్వాపురం మండలంలోని బట్టీలగుంపు రాంనగర్ గ్రామాల మధ్య రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. నాణ్యమైన రహదారుల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ రహదారి నిర్మాణం పూర్తయితే బట్టీలగుంపు, రాంనగర్ గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, ఇతర ప్రజలకు ప్రయాణం సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్‌బాబు, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచులు కలివేటి సరిత, జిమ్మా రూప్సీ, ఏనిక ఉషారాణి, కోర్సా కృష్ణ, మచ్చా నరసింహారావు, కుంజా జాను, సబ్కా పిచ్చయ్య, తెల్లం నాగమణి, ఉపసర్పంచులు హర్యా నాయక్, శీలం సంజీవరెడ్డి, ఇర్పా లక్ష్మణ్, కొండ్రు విజయకుమారి, మాజీ సర్పంచులు బట్ట సత్యనారాయణ, సోడే వెంకటేశ్వర్లు, జిన్నెక నాగయ్య, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సమాజమే బలోపేతం చేయాలి

### టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు వెల్లడి

*నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలను సమాజమే బలోపేతం చేయాలని టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అమ్మగూడెం గ్రామ మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వెంగళరావు వెల్లడించారు.బుధవారం అమ్మగూడెం



గ్రామం లోని మండల పరిషత్ పాఠశాలకు ఖమ్మంకు చెందిన చిక్కుళ్ళ శ్రీకాంత్ కుటుంబం రూ.20వేలు విలువ గల నోటు పుస్తకాలను ఉచితంగా బహుకరించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. వెంగళరావు మాట్లాడుతూఈ సమాజంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి అంటే సమాజమే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మగూడెం గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ వేణు, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, రాజేశ్వరపురం ఎల్.ఎఫ్.ఏం హెచ్.ఎం నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ కళావతి, ఉపాధ్యాయురాలు జ్యోతిర్మయి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలేరు డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు

*నేలకొండపల్లి, జూన్ 24ప్రభాతవార్త:*

ఈనెల 28, 29, 30 తేదీలలో నేలకొండపల్లి నందు జరుగునున్న సిపిఎం పాలేరు డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆపార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు నిచ్చారు. సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అనునిత్యం పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న సిపిఎం పార్టీకి ప్రతి ఒక్కరూ విరాళాల రూపంలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను రూపొందించి ప్రజా సమస్యల పై మరిన్ని పోరాటాలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ కార్యకర్తలు రాజకీయ సైదాంతి అవగాహనను పెంపొందించుకోవాలని, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వేలాది మంది రైతులు రైతు రుణమాఫీ, రైతు భరోసా ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్, పట్టాదారు పాస్ పుస్తకాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులైన అనేకమంది పేదలు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు రాకపోవడంతో పాటు ఏడాదికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక పథకాలు అమలుకు నోచుకోక, నిత్యవసర వస్తువుల ధరల భారంతో పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కులాలు, మతాల మధ్య ఘర్షణలు పెడుతూ ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ పబ్బం గడుపుతుందని విమర్శించారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలను ఉధృతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులలో పార్టీ డివిజన్, మండల నాయకులు, శాఖా కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగురాలుకు వీల్ చైర్ అందజేత

### మంత్రి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగురాలు

*నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

దివ్యాంగురాలు అడిగిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీల్ చైర్ ను అందించి మంచి మనస్సును చాటుకున్నారు. నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన బొమ్మా లక్ష్మి మ్మ అనే మహిళకు ఇటీవల



అనారోగ్యం కారణంగా కాలును తొలిగించారు. దీంతో ఒంటి కాలుతో ఇబ్బందులు పడుతుంది. గమనించిన కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి సమస్యను వివరించారు. స్పందించి మంత్రి శ్రీనివాసరెడ్డికి తెలియజేయగా వెంటనే వీల్ చైర్ ను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కొత్త కొత్తూరు గ్రామంలో దివ్యాంగురాలు బొమ్మ లక్ష్మి మ్మకి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా వీల్ చైర్ అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబం మంత్రి శ్రీనివాసరెడ్డి, దయాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, ఉపసర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లాని మల్లిఖార్జునరావు, అయోధ్య రామయ్య, జిక్కుల నాగేశ్వరరావు, వీరేష్, బొమ్మ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## రహదారి పంచాయతీ పై దేవాదాయ శాఖ అధికారులు విచారణ

*నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

మంగాపురంతండా గ్రామ పంచాయతీలో రహదారి పంచాయతీ పై దేవాదాయ శాఖ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. గ్రామం లోని రహదారి విషయంలో ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయి లో పంచాయతీ జరిగింది. ఈ గ్రామం లోని భూములు దేవాదాయ శాఖ కు చెందినవి



కావటంతో దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. స్థలాలు, భూములు, రహదారులను పరిశీలించారు. ఇరువర్గాల తో పాటు గ్రామ పెద్దలతో చర్చించారు. నేలకొండపల్లి గ్రామం లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంకు చెందిన భూమలలో పలువురు ఇళ్లు నిర్మించుకున్నారని, రహదారి పంచాయతీ తేలాలంటే గ్రామంలోని చాలా వరకు ఇళ్ల ను తొలిగించాల్సి ఉంటుందని తేల్చారు. ఈ పంచాయతీ పై మూడు రోజులలో నివేదిక జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కు నివేదికను అందించనున్నట్లు దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగాపురం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, గ్రామ పాలన అధికారి నాగలక్ష్మి మ్మ, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## డ్రగ్స్ వల్ల ఉజ్వలమైన భవిష్యత్తు నాశనం..

### కూసుమంచి సీఐ సంజీవ్

*కూసుమంచి, జూన్ 24 ( ప్రభాతవార్త ) :*

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్ధాలకు అలవాటు పడితే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబ భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని కూసుమంచి సిఐ సంజీవ్, తాసిల్దార్ సైదులు అన్నారు. కూసుమంచి



మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం ఆవరణంలో బుధవారం కూసుమంచి పోలీసుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. యాంటీ డ్రగ్స్ పై రూపొందించిన వీడియో ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛలో కొడంగల్ విజయవంతం చేయాలి

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*

జూలై 1న వికారాబాద్ జిల్లా కొడంగల్ లో నిర్వహించనున్న ఎల్ హెచ్ పి ఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తేజావత్ వాసునాయక్ కోరారు.గూడూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీఎన్నికల ముందు చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ చేసినటువంటి దానిని తూచ తప్పకుండా అమలు చేయాలని, తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, ఎస్టీ రిజర్వేషన్ల కు కేంద్రంలో చట్టబద్ధత చేయాలని, భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో గోరుబోలి భాషను అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో నివసిస్తున్న గిరిజనులకు విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సుందర్, భూక్య ప్రశాంత్, నునావత్ కిర్యా, నునావత్ బాలు పాల్గొన్నారు.

## రహదారుల పై గేదెలు కట్టేసినందుకు పంచాయతీ నోటీసులు అందజేత

*నేలకొండపల్లి, జూన్ 24 ప్రభాతవార్త:*

మంగాపురంతండా గ్రామ పంచాయతీ లోని చిన్నతండా లో రహదారి పై గేదెలు కట్టేసిన వారికి పంచాయతీ అధికారులు బుధవారం నోటీసులు జారీ చేశారు. గ్రామానికి చెందిన తేజావత్ బాల్యా, మరి కొంత మంది రహదారి పై గేదెలు కట్టేశారు. దీని వలన గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పై తండాకు చెందిన ధీరావత్ పుష్పావతి అనే మహిళ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు విచారణ కు ఆదేశించారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ గేదెలు కట్టేసిన బాల్యా తో పాటు మరి కొంత మందికి నోటీసులు అందించారు. పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం మీ పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామానికి చెందిన రహదారుల పై గేదెలు కట్టేసి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఇల్లందుకు నూతన మార్కెట్ కొత్త శోభ







**బ్రిటిష్ కాలం నాటి మార్కెట్ కు వీడ్కోలు**

**నూతన మార్కెట్ తో తీరనున్న వ్యాపారుల, ప్రజల కష్టాలు**

**90 గదులతో నూతన మార్కెట్ భవనం ప్రారంభం**

**ఆధునిక సౌకర్యాలతో ప్రజలకు, వ్యాపారులకు ఊరట**

**ఇల్లందు, జూన్ 24, ప్రభాతవార్త**

దశాబ్దాల చరిత్ర కలిగిన బ్రిటిష్ కాలం నాటి పాత మార్కెట్కు వీడ్కోలు పలుకుతూ ఇల్లెందు పట్టణం ఆధునిక వసతులతో కూడిన నూతన మార్కెట్ భవనాన్ని ఆహ్వానించింది. పట్టణ ప్రజలతో పాటు వ్యాపారులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ నూతన మార్కెట్ ప్రారంభం కావడంతో ఇల్లందు కు కొత్త శోభ సంతరించుకుంది. పాత మార్కెట్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా కొనుగోలుదారులు కూడా అసౌకర్యాలకు గురయ్యేవారు. వర్షాకాలంలో నీటి లీకేజీలు, తగిన స్థలం లేకపోవడం, పారిశుధ్య సమస్యలు వంటి అనేక ఇబ్బందులు నెలకొనేవి. ఈ నేపథ్యంలో నిర్మించిన నూతన మార్కెట్ భవనం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకుంది.

### 90 గదులతో ఆధునిక మార్కెట్

నూతనంగా నిర్మించిన మార్కెట్ భవనంలో మొత్తం 90 వ్యాపార గదులు ఏర్పాటు చేశారు. విశాలమైన దుకాణాలు, సౌకర్యవంతమైన నడక మార్గాలు, విద్యుత్, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు కల్పించడం ద్వారా వ్యాపార కార్యకలాపాలకు అనుకూల వాతావరణం సృష్టించారు. భవనం నిర్మాణం ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో వ్యాపారులు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునే అవకాశం లభించనుంది.

### వ్యాపారుల కష్టాలకు చెక్

పాత మార్కెట్లో స్థలాభావం, భద్రతా సమస్యలు, వర్షాల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు వ్యాపారులను తీవ్రంగా ఇబ్బంది పెట్టేవి. కొత్త మార్కెట్ అందుబాటులోకి రావడంతో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించినట్లయింది. వ్యాపారులు తమ సరుకులను సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన కొనుగోలు వాతావరణంనూతన మార్కెట్ ప్రారంభంతో ప్రజలకు కూడా మెరుగైన కొనుగోలు వాతావరణం ఏర్పడనుంది. విశాలమైన ప్రాంగణం, క్రమబద్ధమైన దుకాణాల ఏర్పాటు, పరిశుభ్రమైన వాతావరణం కారణంగా వినియోగదారులు సౌకర్యవంతంగా కొనుగోళ్లు చేయగలుగుతారు. దీంతో పట్టణ వాణిజ్య కార్యకలాపాలు మరింత చురుకుదనం సంతరించుకునే అవకాశం ఉంది.

### పట్టణ అభివృద్ధికి మరో మైలురాయి

ఇల్లందు పట్టణ అభివృద్ధిలో నూతన మార్కెట్ నిర్మాణం మరో కీలక మైలురాయిగా నిలవనుంది. చారిత్రక పాత మార్కెట్ స్థానంలో ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి రావడం ద్వారా పట్టణ సౌందర్యం పెరగడమే కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభించనుంది. వ్యాపారులు, ప్రజలు ఈ నూతన మార్కెట్ను హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారు.

### వ్యాపారులకు శుభ పరిణామం: ఎస్.కె గౌస్, కూరగాయల వ్యాపారి

ఇల్లందులో వందేళ్ళ చరిత్ర గల కూరగాయల మార్కెట్ లో తమ తాతలు నాటి నుంచి వ్యాపారం చేస్తున్నాము. పాత మార్కెట్ ఇరుకుగా ఉన్నప్పటికీ ప్రజల సహకారంతో ఇన్నేళ్లు వ్యాపారాలు కొనసాగిస్తున్నాం. నూతన మార్కెట్ భవనం ప్రారంభంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులకు కేటాయించిన గదుల వల్ల కూరగాయలను తీయడం పెట్టడం వంటి సమస్యలు తొలుగుతాయి. వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ సజావుగా సాగనుంది. ప్రజలకు సౌకర్యవంతమైన మార్కెట్ అందుబాటులోకి రావడం హర్షనీయం.



## సర్‌కు సహకారం అందించండి

**రాజకీయ పార్టీలు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, జూన్ 24 ప్రభాతవార్త**

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ విజయవంతం కావడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని కోరారు. ఇప్పటికే బీఎల్వోలు, బీఎల్ఏలు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బీఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. 2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను ధృవీకరించి నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూలై 24 నుండి 30 వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతామని తెలిపారు. అనంతరం రాజకీయ నాయకులు పార్టీ ప్రతినిధులకు తలెత్తిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ సూపరింటెంట్ రంగ ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ వెంకటేశ్వర నాయక్, అన్వర్, కాంగ్రెస్ పార్టీ నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ పార్టీ నుండి అన్నవరపు సత్యనారాయణ, బిజెపి పార్టీ నుండి రవి నాయక్ తదితరులు, ఎన్నికల శాఖ సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**2026, 27లో పంట రుణాల పంపిణీ లక్ష్యాలను 100 శాతం సాధించాలి**

**విద్యా రుణాలపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించాలి**

**మహిళా సంఘాల ఎన్‌పీఏల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**




**ఖమ్మం, జూన్ 24, ప్రభాతవార్త**

బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి మరింత పాటుపడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో బ్యాంకుల 202526 ఆర్థిక సంవత్సర పని తీరును సమీక్షించి, 202627 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 202526 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాల రుణాల విభాగంలో నిర్దేశించుకున్న రూ.11,635.78 కోట్ల లక్ష్యానికి గాను, రూ.12,551.44 కోట్లు అందించి, 107.87 శాతం నమోదు చేసినందుకు జిల్లా బ్యాంకింగ్ రంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రుణాలు పంపిణీలో జిల్లా బ్యాంకులు ముందంజలో ఉన్నాయని, వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.8378.18 కోట్ల లక్ష్యానికి గాను రూ.9841.64 కోట్లు రుణాల రూపంలో అందించి, 117.47 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.4,487.89 కోట్లు కాగా, రూ.4,008.20 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్ల పంపిణీలో 134.82 శాతం ప్రగతి నమోదైందన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,968 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,293 కోట్ల రుణాలు పంపిణీ చేసి 77.25 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు. విద్యా రుణాల విషయంలో రూ.96.98 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.28 కోట్లు మాత్రమే పంపిణీ కావడం గమనార్హమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు విద్యా రుణాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ రుణాల పంపిణీలో 238 శాతం లక్ష్య సాధన నమోదైందని, జిల్లాలో ప్రస్తుతం 232 బ్యాంకు శాఖలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా ముద్ర పథకం క్రింద రూ.536 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (శిలీనిబిశి) కింద రూ.13.17 కోట్ల వ్యయంతో 271 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 2,981 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం (శిలీసీలీని) క్రింద 65 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 1,554 దరఖాస్తులకు బ్యాంకులు ఆమోదం తెలపగా, 1524 మందికి రూ.12.43 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని 9,599 స్వయం సహాయక సంఘాలకు రూ.891.67 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. అయితే 1,036 సంఘాలకు సంబంధించిన రూ.25.56 కోట్ల ఎన్‌పీఏలు ఆరు నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 1,070 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు సంబంధించి 171 యూనిట్లు గ్రౌండింగ్ దశలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్ సాయి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్, ఎస్సీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం ఎల్డిఎం రవి ప్రసాద్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.